Custom Advisory At District Level of Andhra Pradesh:11-06-2024

*DISTRICT-CHITTOOR*

*Weather Forecast of CHITTOOR District in Andhra Pradesh :-Issued On:2024-06-11 (Valid Till 08:30 IST of the next 5 days)*

| Date (yyyy-mm-dd) | Rainfall (mm) | Temp Max (°C) | Temp Min (°C) | Humidity I (%) | Humidity II (%) | Wind Speed (kmph) | Wind Direction (Degree) | cloud cover (Octa) |
|---|---|---|---|---|---|---|---|---|
| 2024-06-12 | 1 | 36 | 24.8 | 74 | 68 | 10 | 250 | 6 |
| 2024-06-13 | 2 | 32.1 | 24.4 | 78 | 72 | 10 | 250 | 6 |
| 2024-06-14 | 2 | 34.4 | 23.6 | 81 | 70 | 10 | 250 | 6 |
| 2024-06-15 | 0 | 35.8 | 24.2 | 71 | 65 | 10 | 250 | 5 |
| 2024-06-16 | 0 | 35 | 25.2 | 72 | 63 | 10 | 250 | 5 |

**WEATHER SUMMARY ALERT**

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి తేలికపాటి జల్లుల కురిసే అవకాశం ఉంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 32-36 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 23-25 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

**GENERAL ADVISORY**

వేరుశనగ విత్తుటకు ఇంకా సమయమున్నందున వర్షం కురిసి నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తుకోవాలి.

**SMS ADVISORY**

నారుమడులు మరియు పిలకదశలో వున్నవరిలో ఆకుముడుత నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2గ్రా/ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి

**Select category:** **Select Type:** **Select variety:**

- జూన్ లో వర్షాధారంగా వేరుశనగ విత్తదలచుకున్న రైతులు విశిష్ట, నారాయణి, ధరణి, కె-9, ఐ.సి.జి.వి.-9114 వంటి రకాలను, కొంత నీటి వసతి ఉన్న చోట్ల గ్రీష్మ, కె-6, ధీరజ్, నిత్యహరిత వంటి రకాలను ఎన్నుకొని మాకోజెబ్ 3 గ్రా./కేజి (లేక) టెబుకోనజోల్ 1 గ్రా./కేజి విత్తనానికి చొప్పన విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి.
- జూన్ లో విత్తే రైతులు తప్పనిసరిగా చదరపు మీటరుకు 33 మొక్కలు పడేలా విత్తుకోవాలి.
- రక్షక పంటగా పొలం చుట్టూ 5-6 వరుసలలో జొన్న గాని సజ్జ గని విధిగా వేసుకోవాలి. దీనివలన వైరస్ తెగుళ్ళను వ్యాపింపజేసే కీటకాలను పంట మీదకు రాకుండా అరికట్టవచ్చు.

**CROP SPECIFIC ADVISORY** **Select category: Rice** **Select Type:**

- ప్రస్తుతం నారు మడులు పోస్తున్న రైతులు కిలో పొడి విత్తనానికి 3 గ్రా. (లేదా) లీటరు నీటికి 1 గ్రా. కార్బండిజెం కలిపిన ద్రావణంలో విత్తనాన్ని 24 గంటలు నానబెట్టి, 24 గంటలు మండె కట్టి మొలకెత్తిన విత్తనాన్ని నారు మడులలో చల్లుకోవాలి.
- ప్రస్తుతం నారుమడులు మరియు పిలక దశలో వున్న వరి పంటలో ఆకుముడుత మరియు కాండం తొలుచు పురుగు ఆశించే అవకాశం ఉన్నందున నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. లీటరు నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి.

**Select category:** **Select Type: Mango** **Select variety:**

- ప్రస్తుతం మామిడిలో పండు ఈగ ఆశించి నష్టపరిచేందుకు అవకాశం వుంది. నివారణగా ఫిరమోన్ ఎరలను ఎకరాకు 8-10 చొప్పన భిఉమి నుంచి 3-6 అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి.

**Select category:** **Select Type: Tomato** **Select variety:**

- ప్రస్తుత పరిస్థితులలో టమోట పంటలో సూది పురుగు ఆకు ముడుత కలుగజేయడమే కాక కాయల పై సూది మొన రంధ్రాలు చేసి నష్టాన్ని కలుగజేసే అవకాశం వుంది. దీని నివారణకు ఎకరాకు 8 లింగాకర్ష బుట్టలు పెట్టాలి. క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) ఎమమెక్టిన్ బెంజోయేట్ 0.3 గ్రా. (లేక) నోవల్యురాన్ 1 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి.

**Select category:** **Select Type: Vegetables** **Select variety:**

- వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.